నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

టీయూ రిజిస్ట్రార్‌గా ప్రొ.యాదగిరి కొనసాగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన యూనివర్సిటీ వీసీ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరిన కొనసాగిస్తూ టీయూ వీసీ ప్రొ. టి. యాదగిరిరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎం. యాదగిరి రిజిస్ట్రార్ పదవీకాలం 15వ తేదీతో ముగిసింది. కాగా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆయననే రిజిస్ట్రార్‌గ్‌ఆ కొనసాగనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బాలుడిపై ఎలుగుబంటి దాడి



నవతెలంగాణ-ఎడపల్లి

ఉదయం వేళ కాలకృత్యాలకు వెళ్లిన బాలుడిపై ఎలుగుబంటి దాడి చేసింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ శివారులో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన అశ్విత్ కుమార్ చెరువు కట్ట వద్ద కాలకృత్యాల కోసం వెళ్లగా.. ఎలుగుబంటి దాడి చేసింది. ఈ ఘటనలో అశ్విత్ మోకాలి భాగంలో తీవ్రంగా గాయపడగా.. తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నాడు. గాయపడిన బాలుడిని స్థానికులు వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని అటవీశాఖ అధికారులతో పాటు ఎడపల్లి మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు వెంకయ్య గారి రామిరెడ్డి పరిశీలించారు. ఎలుగుబంటి సంచారంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. కాగా అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు.

చెల్లింపులెన్నడో..?



మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్

- బకాయిల కోసం అటు కాలేజీలు, ఇటు విద్యార్థుల ఎదురుచూపులు
- కాలేజీలు నడపలేకపోతున్నామని ప్రయివేటు యాజమాన్యాల వాపోత
- సర్టిఫికేట్‌లు ఇవ్వకపోవడంతో విద్యార్థులకు ఇక్కట్లు.. ఉన్నత విద్యకు దూరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు.. విద్యార్థులకు, సదరు ప్రయివేటు కాలేజీలకు శాపంగా మారింది. పాలకులు మారినా.. బకాయిలు చెల్లించడం లేదని దీంతో అటు విద్యార్థులు, ఇటు కాలేజీ యాజ మానులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బకాయిలు విడుదల కాక యాజమాన్యాలు కాలేజీలు నడపకపలేక పోతున్నా మని ఆవేదన చెందుతుండగా.. విద్యార్థులకే మో సదరు కాలేజీలు సర్టిఫికెట్‌లు ఇవ్వడం నిలిపేశాయి. దీంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చర్యలు మీద గంపెడాశలు పెట్టుకుంటున్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 43 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వీటిల్లో 9 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. ప్రతేడాది సుమారు 26 వేల మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరుతున్నారు. ఉన్నత విద్యాశాఖ మండలి ఆధ్వర్యంలో దోస్త్ ద్వారా అప్లికేషన్‌లు స్వీకరించి కాలేజీలకు విద్యార్థులకు కేటాయిస్తూ ఉంటారు. కాగా విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. కానీ ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయకపోవడంతో ఏటికేడూ బకాయిలు కుప్పగా మారుతున్నాయి.

మూడేండ్లుగా పెండింగ్

నిజామాబాద్ జిల్లాలో సుమారు రూ.180 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నట్టు సమాచారం. గత మూడేళ్లుగా నిధుల విడుదలలో గత ప్రభుత్వం తీవ్రంగా జాప్యం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఏడాదిగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంకా స్పందించలేదు. విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసినట్టు విద్యార్థి సంఘాలు పేర్కొంటు న్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి ఆర్థిక భారం సాకుతో బకాయిల చెల్లింపునకు జాప్యం చేస్తున్నట్లు కనిపిస్తుంది. పూర్తి బకాయిలు ఇవ్వకుండా వన్ టైం సెటిల్మెంట్ కింద కాలేజీ యాజమాన్యాలకు ఎంతో కొంత ఇవ్వాలని ఊరిస్తుంది. ప్రైవేట్ కళాశాలలు నిర్వహించలేమంటూ యాజమా న్యాలు ఇటీవల బంద్ పాటించిన విషయం తెలిసిందే.

విద్యార్థులకు సర్టిఫికేట్‌లు నిలుపుదల

మరోవైపు చదువు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ల కోసం వచ్చే విద్యార్థులను ఫీజుల చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని పలు ప్రయివేటు కాలేజీలు చెప్తున్నాయి. సర్కారు బకాయిలు చెల్లించకపోవడం, యాజమా న్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపో వడంతో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయం నుంచే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చాలానే ఉన్నాయి. ఆ బకాయిలు తాము అధికారంలోకి వచ్చాక చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ సర్కారూ జాప్యం చేసుకుంటూ సంవత్సర కాలం గడిపింది. అందులోనూ వన్‌టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలు చెల్లిస్తామని చెబుతున్న క్రమంలో కాలేజీల వారీగా బకాయి ఉన్న నిధుల్లో ఎంతో కొంత మాత్రమే ఏకమొత్తంగా చెల్లించే అవకాశం ఉందని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫీజులు వదులుకునేందుకు ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించే పరిస్థితిలో లేవు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎంతోకొంత ఒప్పించినా పేద విద్యార్థుల ముక్కుపిండి వసూలు చేస్తాయనేది బహిరంగ రహస్యమే. ఇదే జరిగితే ఈ ఫీజుబకాయిలు పేద విద్యార్థులపైనే భారంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే ఫీజులు చెల్లించనిదే కొన్ని కాలేజీలు పరీక్షలు రాయనివ్వడం లేదు అనేది తెలుస్తుంది. పైగా చదువు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ల కోసం వచ్చే వారిని ఫీజులు చెల్లించాలని చెప్పడం గమనార్హం.

డిగ్రీ స్థాయిలో సుమారు రూ. 20 వేలు, ఇంజినీరింగ్ తదితర కోర్సులకు సుమారు రూ. 25 నుండి 30 వేల వరకు ప్రభుత్వం ఆర్టీఎఫ్‌ను చెల్లిస్తోంది. జిల్లావ్యాప్తంగా మూడేళ్లుగా ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ.180 కోట్ల వరకు రావాల్సి ఉంది. వేల మంది విద్యార్థులు ఫీజురీయింబర్స్ మెంట్‌పైనే ఆధారపడి చదువుతున్నారు. డిగ్రీలో కొన్ని కోర్సులు మినహాయిస్తే మిగతా కోర్సుల్లో విద్యార్థుల ఫీజు మొత్తం రీయింబర్స్‌మెంట్ ద్వారానే ఆయా ప్రయివేటు కాలేజీలకు అందుతోంది. ఈ డిగ్రీ విద్యార్థుల్లో 80 నుండి 90 శాతానికి పైగా పేద, దిగువమధ్యతరగతికి చెందినవారే కావడం గమనార్హం.

భారంగా అద్దె, వేతనాల చెల్లింపులు

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంజీవ్ రెడ్డి, హరి ప్రసాద్

ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించా లని ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యక్షులు సంజీవరెడ్డి, హరి ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. నిర్వహణ భారంతో ఎన్నో విద్యా సంస్థలు మూతబడ్డా యని తెలిపారు. గతంలో 74 కాలేజీలు ఉంటే.. ప్రస్తుతం ఆ సంఖ్య 43కు చేరింద ని తెలిపారు. వేలాది మంది ప్రైవేట్ కళాశా లలో పని చేస్తున్న సిబ్బంది ఉపాధి కోల్పో యి రోడ్డున పడ్డార న్నారు. కాలేజీ భవనాల అద్దె చెల్లింపు లు, బోధన, బోధనేతర సిబ్బందికి క్రమం తప్ప కుండా వేతనాలు చెల్లిం చాల్సి రావడ టంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. సమస్య పరిష్కారా నికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే మరో 10, 15 కాలేజీలు మూసుకునే పరిస్థితి రానుం దని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాల యాజమా న్యాల ఇబ్బందులను సమస్యలను ప్రభుత్వం గుర్తించి బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నారు.

బకాయిలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్



ఫీజు రీయింబర్స్ మెంట్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారు. విద్యార్థులు డిగ్రీ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్ల కోసం ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ప్రైవేటు యాజమాన్యాలా ఒత్తిడి విద్యార్థులపై అధికంగా ఉంది. దీనివల్ల విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చింది. వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి. బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం.

ఇండ్ల సర్వే సజావుగా చేపట్టాలి

- పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



సూచనలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-బోధన్

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంతో పాటు, రుద్రూర్ మండలం సులేమాన్ నగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, రుద్రూర్ ఎంపీడీఓ సురేష్ బాబు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగల అరెస్టు



నవతెలంగాణ-బోధన్

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేస్తూ విలువైన సామాగ్రిని దొంగిలిస్తున్న దుండగులను మంగళవారం వేకువ జామున పట్టుకుని అరెస్టు చేసినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వేకువజామున ప్రాంతంలో సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు ,పట్టణ సీఐ వెంకటనారాయణతో పాటు స్థానిక పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బాబా గార్డెన్ ఏరియాలో ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకల్ పై ఒక బస్తాతో బోధన్ నుండి బాబా గార్డెన్ వైపు వస్తుండగా వారు పోలీసులను చూసి పారిపోయారు. వారిని వెంబడించి పట్టుకొని విచారించగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగలుగా నేరం ఒప్పుకున్నారని తెలిపారు. సయ్యద్ మహమ్మద్ (సోహెల్), షేక్ అఫ్సర్ ఇద్దరు వారి స్నేహితులయిన అన్సార్ ఖాన్, షేక్ తాహెర్, మహమ్మద్ ఇమ్రాన్, షేక్ అఫ్సర్ , మహమ్మద్ ఆయాన్ కలిసి ఆయాన్ కు సంబంధించిన ఆటోలో , అఫ్సర్ బైక్ పై రాత్రి సమయమంలో నిజామాబాద్ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిసర గ్రామాలలో తిరుగుతూ రోడ్డు పక్కన పంట పొలములో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసము చేసి అందులో ఉన్న రాగి వైరుని దొంగలించి అమ్ముకొనే వారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 28 కేసుల్లో నిందితులు పాలుపంచుకున్నట్టు తెలిపారు. 18 కిలోల రాగి వైర్ , ఒక మోటార్ సైకల్ , రెండు పానాలు, రెండు మొబైల్ ఫోన్ లు స్వాదినం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుని ఛేదించిన సీసీఎస్ సీఐ సురేశ్, రవీందర్, పోలీసు కానిస్టేబుల్ గిరి, రాజేంద్ర ప్రసాద్, బోధన్ టౌన్ పోలీసులు శ్రీకాంత్‌ను ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ అభినందించారు.

చలికి గజగజ

- మరో రెండు రోజుల పాటు చల్లగాలులు వీస్తాయని వాతావరణశాఖ వెల్లడి



గాంధారి బస్టాండ్ వద్ద చలిమంటలు

నవతెలంగాణ-గాంధారి

జిల్లా వ్యాప్తంగా చలి.. పంజావిసురుతోంది. గత మూడు రోజుల నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలిప్రభావం చూపుతోంది. కాగా మరో రెండు రోజుల పాటు శీతల గాలులుంటాయని చలి తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

కాగా చలితీవ్ర రూపం దాల్చడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వివిధ పనులపై బయటకు వెళ్లే ప్రజలు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రజలు ఉదయం 8 అయినా బయటకు రావడానికి భయపడుతున్నారు. సాయంత్రం 6:00 అయిందంటే ఇలాగే పరిమితం అవుతున్నారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చలికి తట్టుకోలేక ప్రయాణికులు ఇలా మంట కాల్చుకుంటున్నారు. చలి తీవ్ర రూపం దాల్చడంతో స్వెటర్లు టోపీలు తీవ్ర డిమాండ్ ఏర్పడింది.

దోసెడు బియ్యం, పిడికెడు పప్పు

సీఐటీయూ ఆధ్వర్యంలో వంటావార్పుతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



వంటావార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలుపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల 48 గంటల నిరసన మంగళవారం ముగిసింది. కాగా ప్రతి మధ్యాహ్న భోజన కార్మికులు తమ ఇంటి నుంచి దోసెడు బియ్యం, పిడికెడు పప్పు తీసుకొచ్చి వంటావార్పుతో వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు పదివేల రూపాయల వేతనం అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పదివేల రూపాయలు వేతనం అమలుపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏం ప్రయోజనాలు కల్పించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారో ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరల విపరీతంగా పెరుగుతుంటే మధ్యాహ్న భోజన పథకం మెనూ ఛార్జీలు ఎందుకు పెంచటం లేదని నిలదీశారు. పదివేల రూపాయల వేతనాన్ని తక్షణం అమలు చేయాలని, ప్రతి కార్మికురాలికి పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం రెండు జతల కాటన్ చీరలు యూనిఫాం గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యం పొగ దగ్గర వంట చేస్తూ గుండె జబ్బులు, కంటిచూపు లోపించటం, శాసకోసవ్యాధులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద పిల్లల ఆకలి తీర్చి, విద్యా రంగం అభివృద్ధి కోసం విశేషమైన కృషి చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షత ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. అప్పులు చేసి అన్నం వండి పెడుతున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని విమర్శించారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి, లక్ష్మి, జిల్లా నాయకులు సుజాత, నిరంజన హరిశంకర్, శేఖర్, విజయ్, రెడ్డన్న, పోశెట్టి, గోపాల్, కనకయ్య, లక్ష్మి, పద్మ, పర్వాయి నాగమణి, నరసమ్మ, కళావతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ డ్రైవర్‌లపై పెట్రో దోపిడీ ఆపాలి



చెత్తసేకరించే వాహనాలను నిలిపి నిరసన

- పెట్రోల్ పంపులో జరుగుతున్న అక్రమాలు అరికట్టి చెత్తబండి డ్రైవర్‌లను ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్
- కార్మికుల నిరసనలకు సంఘీభావం



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ డ్రైవర్లకు పెట్రోల్ పంపులో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు డిమాండ్ చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే శానిటేషన్ డ్రైవర్లకు మున్సిపల్ అధికారులు ఇచ్చిన పెట్రోల్ డీజిల్ కూపన్లకు అనుగుణంగా పెట్రోల్ పంప్ యజమానులు పెట్రోల్, డీజిల్ వేయకపోవడంతో ప్రతిరోజు మున్సిపల్ డ్రైవర్లే అదనంగా 100 రూపాయల వరకు అదనంగా పెట్రోల్, డీజిల్ పోయించుకోవాల్సి వస్తుందని తెలిపారు. అనేకమార్లు అధికారులకు, పెట్రోల్ పంపు యాజమాన్యానికి తెలియజేసినప్పటికీ స్పందించకపోవడంతో మున్సిపల్ డ్రైవర్‌లు మంగళవారం పెట్రోల్ పంపు వద్ద దారి పొడవునా వాహనాలను నిలిపివేసి తమ నిరసనను తెలియజేశారు. కార్మికుల నిరసనకు సీపీఐ(ఎం) సంఘీభావం తెలిపింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సాడిటేషన్ పరిధిలో పనిచేసే డ్రైవర్లకు అసలే తక్కువ వేతనాలు వస్తున్నాయని, పైగా పని భారం పెరిగిందని వీటికి తోడు వాహనాలు రిపేర్లు వచ్చినా డ్రైవర్లే ఖర్చులను భరిస్తున్నారని తెలిపారు. అదనంగా పెట్రోల్, డీజిల్ తక్కువ రావటంతో ప్రతిరోజు డ్రైవర్లు, తమ సొంత జేబులో నుంచి 50 నుంచి 100 రూపాయల వరకు వెచ్చించాల్సి వస్తుందని, దీనిని తట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైన అధికారులు దృష్టి పెట్టకపోవటంతో ప్రతి నెల లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పెట్రోల్ పంపు వద్ద జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కార్మికులపై భారం పడకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

పెంచిన వేతనాలు అమలు చేయాలి

గత రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ సిబ్బందికి పెంచిన వేతనాలను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే డ్రైవర్లకు, వాటర్ వర్క్స్ సిబ్బందికి మాత్రం అమలు జరపకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఈ విషయం అనేకమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ దాటవేస్తున్నారు తప్ప పరిష్కారం చేయటం లేదని అన్నారు. వేతనాలు కూడా సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. చనిపోయిన కార్మికుల అంత్యక్రియల ఖర్చులు కూడా మున్సిపల్ అధికారులు ఇవ్వకపోవడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఈ విషయాల పై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటానికి సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బి ఎల్ టి యు నాయకులు దండి వెంకట్ కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డ్రైవర్ల నాయకులు లక్ష్మణ్, సంతోష్ గౌడ్, ఏక్ నాథ్, గంగాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై పెయింటింగ్‌తో వినూత్న నిరసన

- 8వ రోజుకు సర్వశిక్ష ఉద్యోగుల సమ్మె



రోడ్డుపై మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు



దీక్షా శిబిరం వద్ద రోడ్డుపై పెయింటింగ్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డిలో సమగ్రశిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికై చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద చిత్రకళ ఉపాధ్యాయులు రోడ్డుపై చిత్రాలను గీస్తూ అనంతరం నిరవధిక సమ్మె స్థలం నుంచి నిజాంసాగర్ చౌరస్తా వద్దకు భారీ ర్యాలీగా వెళ్లి మానవహారం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వైద్య సంపత్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, తమని రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులే తమ సమస్యల సాధనకై రోడ్డుమీద వస్తున్నారని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవునిపల్లి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎమ్స్, ఎస్టీటీ ఉపాధ్యాయులు సభ స్థలానికి వచ్చి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో పద్మ, లక్ష్మి, శ్రీదేవి, సరిత, లావణ్య, ప్రమీల ,గీత తదితరులు వచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు వాసంతి, హరిప్రియ, రాణి నాయకులు సంపత్, దినేష్, మాధవి, శంకర్, సంతోష్‌రెడ్డి, రాములు, కాళిదాస్, లింగం, సాయిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ఇవ్వాలి

- ధర్మ సమాజ్ పార్టీ పోరాటం
- రెండో రోజు కొనసాగిన నిరాహార దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని, అందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ రెండవ రోజు నగరంలోని ధర్నా చౌక్‌లో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డిఎస్పీ జిల్లా అధ్యక్షులు మైపాల్ మహారాజ్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఉపాధి కల్పించాలని సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. ఈ డిమాండ్స్‌ను నెల రోజు నుండి ప్రభుత్వం ముందు ఉంచామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్, జిల్లా నాయకులు మురళి, ప్రశాంత్, శుభాష్, మైపాల్, కిషన్,ఉమేష్, మహేష్,నిశాంత్, గంగాధర్, మహేష్, ఆత్మగౌరవ్, బాలన్న, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో అభాగ్యులు, యాచకులు, వద్దులు చలికి తట్టుకోలేక వణుకుతున్నారు, రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి, పెర్కిట్, మామిడిపల్లి, బస్టాండు ప్రాంతాల్లో చలికి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న రోడ్డు పక్క అభాగ్యులకు, వద్దులకు, అతి నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్మన్లుగా ఖాందేష్ శ్రీనివాస్, ప్రవీణ్ పవార్ వ్యవహరించారు. కార్యక్రమ-లో స్వచ్ఛంధ సేవా సంస్థ ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, కోశాధికారి గోనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు బేతు గంగాధర్, ఖాందేశ్ సత్యం, తులసి పట్వారి, సంయుక్త కార్యదర్శులు గోక శరత్, తమక్కల సాయినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్ల దినోత్సవంలో పలు తీర్మానాలు



మాట్లాడుతున్న పెన్షనర్లు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా తమ ప్రాముఖ్యతను తెలియజేస్తు 1982లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పెన్షనర్ల లబ్దిపొందుతున్నట్లు గుర్తుచేశారు. ఇందులో ముఖ్యంగా డీఎస్ నఖరా కషి అనిర్వచనీయమన్నారు. సంఘ సభ్యులు కొన్ని తీర్మాణాలు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం రిటైర్డ్ ఉద్యోగుల విశ్రాంతి సంఘ భవనంలో కలుసుకోవడం, విహారయాత్రలాంటి ప్రాథమిక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాన్ని చేసుకున్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ప్రతినిధులు అంజయ్య, గోపీనాథ్, ఓడ్డెన్న, ధర్మపురి, లింగం, వెంకటేశ్వర్, నర్సింలు, నారాయణ, సోన్ పేట్ ప్రభాకర్, దుంపటి లక్ష్మీ రాజ్యం పాల్గొన్నారు.

నర్సరీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ పనులను మంగళవారం గ్రామ పంచాయతి కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామంలో ఉపాధి హామీ ద్వారా నర్సరీలో మొక్కలను పెంపకం చేసి వర్షాకాలం ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సంజీవ్ గౌడ్, మొహమ్మద్ యునుస్, సయ్యద్ మజారుద్దీన్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ శంషోద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నుడా చైర్మన్ కేశవేణు



రక్తదానం చేస్తున్న యువకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూరు మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నుడా చైర్మన్ కేశవేణు మంగళశారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వల కొరత గుర్తించి వారికోసం ఇందూరు మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ తేజస్వి, డాక్టర్ రాజేష్ ప్రత్యేకంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు రియల్ హీరో జ్ఞాపికతో సన్మానించారు. దాదాపు 68 మంది రక్తదానం చేశారు. మదర్ హుడ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ.. తమ హాస్పిటల్ వార్షికోత్సవం ఎటువంటి ఆడంబరాలు లేకుండా కేవలం తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడి 65 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులు ఆడ మగ తేడా లేకుండా ఎవరైనా కనీసం సంవత్సరానికి ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్నవారిని కాపాడగలుగుతమన్నారు. కార్యక్రమంలో ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కరిపే అక్షయ్ కుమార్, జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్, రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా అంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల ప్రసాద్, వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమయ్య, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్కీ యాదవ్, నార్త్ మండల్ యూత్ ప్రెసిడెంట్ దినేష్ క్కుమార్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, టీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, బసవరాజ్, చింతల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భోజనాన్ని నాణ్యతగా అందిస్తున్నారా..?

- డీఈఓ అశోక్
- ఏర్గట్ల ఉన్నత పాఠశాల, కేజీబీవీ సందర్శన



భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ అశోక్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కేజీబీవీని మంగళవారం డీఈఓ అశోక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, వారికి స్వయంగా వడ్డించారు. రోజు భోజనాన్ని నాణ్యతగా అందిస్తున్నారా.. అని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠాలను బోధించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎలా బోధిస్తే సులువుగా అర్థమవుతుందో తెలుపుతూ వారికి బోధన అంశాలపై సలహాలు, సూచనలను అందజేశారు. పాఠశాలకు మొదటిసారిగా వచ్చిన డీఈఓను ఉపాధ్యాయులంతా కలిసి మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డీఈఓ, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, మెనూ గురించి అడిగితెలుసుకున్నారు. అయితే కస్తూర్బా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినులు గతకొన్ని రోజులుగా సమ్మెలో ఉండడంతో విద్యార్థినులకు బోధన కష్టతరంగా మారింది. డీఈఓ వెంట ఎంఈఓ ఆనంద్ రావ్,కాంప్లెక్స్ హెచ్.ఎం కష్టాచారి ఉన్నారు.



కంఠేశ్వర్: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తున్న మేయర్,



డిచ్‌పల్లిలో...



ధర్పల్లిలో...



నిజామాబాద్‌రూరల్‌లో...

లగచర్ల రైతుల అరెస్టు రాజ్యాంగ విరుద్ధం

- నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్
- అంబేద్కర్ విగ్రహాలకి వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. మంగళవారం లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు మరియు థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి నిరసనగా రైతుల హక్కులను కాపాడాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే కేటిఆర్ పిలుపు మేరకు పులంగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాచరిక పాలనా సాగిస్తుందని, అమాయక గిరిజన, దళిత రైతుల భూములను అక్రమంగా లాక్కుని అల్లుడికి అప్పగించటానికి రైతులను ఆక్రమంగా అరెస్టుచేసి లొంగని వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వేధింపులకు గురి చేయడం, నిరసన తెలిపే వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇటువంటి ఆటవిక అరాచక పాలనను తెలంగాణ సమాజం సహించదని అన్నారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దదన్నగారి విట్టల్ రావ్, బారసా నగర అధ్యక్షులు సిర్ప రాజు, మాజీ నూడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుజిత్ ఠాకూర్, సత్యప్రకాష్, కరిపే రాజు, గాండ్ల లింగం, శంకర్, తాడ్కుల్ శ్రీనివాస్, అరవింద్ సింగ్, రాజు, సదానంద్, ప్యాట సంతోష్, భూమేష్, సాధిక్, భాస్కర్, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్పల్లి : బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిపి నల్ల సారిక హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో అపార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, నాయకులు రాజ్ పాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రామడుగు సొసైటీ చేర్మెన్ రాజేందర్ రెడ్డి, అబ్దుల్ మజీద్, నజీర్, కోటాల గంగారెడ్డి,రవి కాంత్, బాబన్న, బుజ్జి, బియన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : లగచర్ల రైతులను జైలు నుండి విడుదల చేయాలని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన తమ్ముడు స్వార్థ పెట్టుబడుల కోసం రైతుల భూములు లాక్కోవడానికి అన్యాయంగా అరెస్ట్ చేసిన లగచర్ల రైతులను జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నిజామాబాద్‌రూరల్ : నిజామాబాద్ రూరల్ మండలం ఆకుల కొండూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి వినతి పత్రాన్ని అందజేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని నిజామాబాద్ మండల అధ్యక్షులు మీసాల మధుకర్‌రావు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, మండల మాజీ వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆంకల గంగాధర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు నరేష్ (సుబ్బు), గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రవి, గురురాజ్, నర్సారెడ్డి, కొండూరు గ్రామ యువకులు, గ్రామ పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి : లగచర్ల రైతులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని, పనికి మాలిన కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించి రైతుల చేతులకు బేడీలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఎంపీపీ బాధవత్ రమేష్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు శక్కరి కోండ కష్ణ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద, డిచ్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీ నర్సయ్య, ఎస్సీ మోర్చ రూరల్ కన్వీనర్ పాశం కూమార్, అరటి రఘు, మాజీ వైస్ ఎంపీపీ బుసని అంజయ్య, కచ్చకాయల శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుప్పల గీత, మాజీ ప్రధాన కార్యదర్శి ఒడ్డెం నర్సయ్య,మహమ్మద్ యూసుఫ్, అల్వాల్ బుచ్చమ్మ రవీందర్, గిరి, లింగం యాదవ్, సురేష్, సంజయ్, క్రాంతి కుమార్, మారంపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం మంగళవారం పెన్షనర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, తాము పని చేసిన సేవలకు గుర్తింపుగా చేయూత అందించడానికి వృద్ధాప్యంలో అనారోగ్యానికి కేవలం సహాయం మాత్రమేనని, సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించిన డియస్ నకారా సాధించిన విజయంగా అభివర్ణిస్తూ నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లను తక్కువగా అంచనా వేసుకోవద్దని, పెన్షనర్లకు రావలసిన పీఆర్సి, డిఏలు, ఈహెచ్ఎస్ కేంద్రాల ద్వారా ఆరోగ్య రక్షణ, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా అపరిష్కృత సమస్యలకై నూతన సంవత్సరంలో ఇందిరా పార్క్ వద్ద ఒకరోజు ధర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఏటీవో రాములు మాట్లాడుతూ పెన్షన్ విషయంలో పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఫైర్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ వరకు వివిధ రంగాలలో విధులు నిర్వహించిన పెన్షనర్స్ పూజ్యనీయులని అన్నారు. తర్వాత లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో పెన్షనర్స్ కు సేవలందిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం ముఖ్య బాధ్యులను శాలువా, జ్ఞాపికతో సన్మానించి, వారి అమూల్య సేవలు ఇలాగే కొనసాగించాలని లయన్స్ అధ్యక్షులు పథ్వీరాజ్ అన్నారు. తర్వాత 80 సంవత్సరాలు పైబడిన 15 మంది పెన్షనర్స్‌ను శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి,అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి గంగారాం పెన్షనర్స్ కార్యవర్గ సభ్యులు పెన్షనర్స్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న పలువురు

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-ఏర్గట్ల

తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ... పంచాయతీ కార్మికులు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మంగళవారం చేపట్టబోయే ధర్నాకు ఏర్గట్ల పంచాయతీ కార్మికులు వెళ్ళే క్రమంలో వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులు సాయన్న, సతీష్, రఫిక్, రాకేష్‌లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

అనుమతులు ఇస్తూనే.. అక్రమ అరెస్టులా?

నవతెలంగాణ-నవీపేట్

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూనే అక్రమ అరెస్టులు చేయడం శోచనీయమని యూనియన్ నాయకులు మీన్ కుమార్, మేకల ఆంజనేయులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కనీస వేతనం అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత, జీవో నెంబర్ 51 ని రద్దుచేసి కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ చేపట్టామన్నారు. ఈకార్యక్రమానికి వెళ్తున్న కారోబార్, గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి కార్మికులను నిరసన తెలుపకుండా ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రవి, గంగారం, యూనియన్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, బద్దేమ్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కంటి సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ కమిటీ చొరవతో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి జర్నలిస్టుల నుండి చక్కని స్పందన లభించింది. దాదాపు 130 మందికి పైగా జర్నలిస్టులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. చాలా మంది దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్నవారు ఉన్నట్లు డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి ఆప్తమాలజిస్ట్ విజయ్ తెలిపారు. నేత్ర సమస్యలున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సర్జరీని జర్నలిస్ట్ హెల్త్ కార్డు పై ఉచితంగా చేస్తామని డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది గణేష్, చరణ్ తెలిపారు. శిబిరంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకష్ణ, శేఖర్, కోశాధికారి సందీప్, ఈసీ మెంబర్లు, సీనియర్ జర్నలిస్టులు కూడా పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎంపీడీవో సతీష్ కుమార్
- ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించా లని ఎంపీడీవో సతీష్ కుమార్ అన్నారు. గ్రామాల్లో నిర్వ హిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహకరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారు లకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కన్వర్జెన్సీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులకు, గ్రామ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులకు టివోటి రాంబాబు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఏవిధంగా చేయాలి ఇందిరమ్మ ఇండ్లు యాప్ ద్వారా ఫోన్లో ఏ విధంగా సర్వే చేయాలో పూర్తి వివరాలను తెలిపారు. గ్రామస్థాయిలో వచ్చే అనుమానాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీ వో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 30 వరకు ఇంది రమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు వచ్చే అధికారులకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్ మై, మం డల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఐకెపి సీసీలు అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జెడ్పి హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళ వారం జరిగిన సీఎం కప్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జిల్లా జట్లను డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పురి వినోద్ తెలిపారు. ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుప్పాల లక్ష్మీనర్సయ్య విచ్చేసి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 18 నుండి 21 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగే బేస్ బాల్, ఈనెల 28 నుండి 31 వరకు మెదక్ జిల్లా స్టేడియంలో జరిగే సాఫ్ట్ బాల్ పోటీల్లో జిల్లా మహిళల, పురుషుల జట్లను ప్రథమ స్థానంలో నిలపడానికి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మర్కంటి సుజాత, చిప్ప నవీన్, జిల్లా సాఫ్ట్ బాల్, బేస్ బాల్ కోచ్‌లు ఈ నరేష్, వి మౌనిక, కే సంజీవ్, హెచ్ అనికేత్, ఎం.రమేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుల నాయకుడు సవిన్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలంటూ మహాధర్నాకు వెళ్లకుండా ఉదయం నాలుగు గంటలకు అరెస్టు చేసినట్టు సవిన్ తెలియజేశారు.

మళ్లీ ఆదర్శ రైతుల నియామకం

- వెయ్యి ఎకరాలకు ఒక ఎఈఓ
- మీడియాతో రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతుల సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించేందుకు ఆవకాశం ఉండేదని, తెలంగాణ వచ్చిన తరువాత వారి సమస్యల పరిష్కారానికి ఎలాంటి వ్యవస్థ లేదని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్స్ కమిషన్ ఏర్పాటు చేశారని, దానిలో తనను సభ్యులుగా నియమించినందుకు గడుగు గంగాధర్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గడుగు గంగాధర్ మాట్లాడారు. వ్యవసా యం, సాగునీరు, విత్తనాలు, ఫర్టిలైజర్స్, గోదాములు, రైస్‌మిల్లులు, సొసైటీల ద్వారా రైతులకు ఎలాంటి సమస్యలనైన పరిష్కరించేందుకు రాష్ట్ర అగ్రి కల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు.



రాష్ట్రంలో రైతులను ప్రతిపక్షాలు పక్కదోవ పట్టిస్తున్నాయని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతులు కమిషన్‌కు ఫిర్యాదు చేస్తే దానిని పరిష్కరిస్తామని తెలిపారు. లగచర్లలో రైతుల ముసుగులో కలెక్టర్‌పై దాడి చేసిన వారిపట్ల ప్రభుత్వం కఠినంగా ఉందన్నారు. తెలంగాణలో గతంలో మాదిరిగా రైతులకు సాగు నీటి కష్టాలను తీర్చేందుకు సాగునీటి సంఘాలను పునరుద్ధరించే ఆలోచన చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో రైతు సమన్వయ సమితిలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మారాయని, అందుకే మళ్లీ ఆదర్శ రైతులను నియమిస్తామని అన్నా రు. రైతులకు ఇబ్బంది కలిగించే సంబంధిత వ్యవస్థలోని అధికా రులపై కమిషన్‌కు పూర్తి అధికారాలు ఉంటాయని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి వెయ్యి ఎకరాలకు ఒక ఏఇఓను నియమించే ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. రైతులకు జరిగే కష్ట నష్టాలను గుర్చి కమిషన్ దష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని గంగాధర్ అన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత


సన్మానించిన గ్రంథాలయ పాఠకులు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని గ్రంథాలయానికి గ్రూప్-2, డీఎస్సీ, టెట్, నర్సింగ్ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పుస్తకాలు అందజేసినందుకు గ్రంథాలయ పాఠకులు ధన్యవాదాలు తెలిపారు.

సభ్యత నమోదును వేగవంతం చేయండి


నియమకపత్రాన్ని అందజేస్తున్న కమిటీ సభ్యులు

నవతెలంగాణ-గాంధారి

బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ బూతు నూతన అధ్యక్ష కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా మండలంలోని నర్సాపూర్ గ్రామ బూతు 51 అధ్యక్షుడిగా బాలరాజ్‌ను నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంపూర్ణ సభ్యత్వ ప్రక్రియ, క్రియాశీల సభ్యత్వ వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధుసూదన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శులు రాంసింగ్, శ్రీకాంత్‌గౌడ్, నర్సాపూర్ గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో నెట్‌బాల్‌లో మూడోస్థానం

- విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయ బృందం


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థిని వైష్ణవి రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ ఫెరోజ్ హైదర్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా తరపున క్యాప్టెన్‌గా వ్యవహరించిన వైష్ణవి చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి పాఠశాలకు మంచిపేరు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఎస్‌జిఎఫ్ అండర్ 19లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి వెళ్లిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఫెరోజ్ హైదర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, ప్రవీణ్, శంకర్, సలావుద్దీన్, ప్రతాప్, రాజేందర్, గంగాధర్, సురేష్, రాధా, స్వప్న, ఇంతియాజ్, జబీరియా, వ్యాయమ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, కృష్ణ, భానుచందర్, మయూరి, గీత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను
పక్కాగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- అంతంపల్లిలో సర్వే పరిశీలన

నవతెలంగాణ-భిక్కనూర్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మండల అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల పూర్తి సమాచారాన్ని సేకరించి యాప్‌లో పొందుపరచాలని, ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లుతోపాటు లబ్ధిదారుల ఫోటో, సొంత ఇల్లు అయితే డాక్యుమెంట్లు, ఇంటి పన్ను చెల్లించిన రసీదు, ఇల్లు కట్టుకొనేందుకు స్థలము, డాక్యుమెంట్లను యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. సర్వేలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారి జీవన స్థితిగతులు, కుటుంబ వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రజిత, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎస్సై సాయికుమార్, పంచాయతీ కార్యదర్శి భాగ్య, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.


సర్వే వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మదన్‌మోహన్‌కు మంత్రి పదవి రావాలి

- కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

నవతెలంగాణ-తాడ్వాయి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ రావుకు మంత్రి పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ మండల నాయకులు మంగళవా రం పాదయాత్ర చేపట్టారు. శబరి మాత ఆశ్రమంలో పూజలు చేపట్టి పాదయాత్ర చేపట్టారు. కృష్ణాజివాడి గ్రామ సమీపంలో గల రాజరాజేశ్వర దేవాలయానికి వెళ్లి మదన్‌మోహన్‌రా వుకు మంత్రి పదవి రావాలని కోరుతూ పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి, జక్కుల రాజిరెడ్డి, అంబీర్ శ్యామ్‌రావు,గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు.. తరలిన భక్తులు

నవతెలంగాణ-తాడ్వాయి

గత మూడు రోజులుగా జరిగిన శబరిమాత 54 ఉత్సవాలు మంగళవా రం ముగిశాయి. మహారాష్ట్ర, హైదరాబాద్, కరీంనగర్, భీమండి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తెరుచుకుని తిరుగు ప్రయాణంగా వారి వారి స్వస్థలాలకు బయలుదేరి మంగళవారం వెళ్లారు.

డిబిఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రచారోద్యమం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ ప్రచారోద్యమ కార్యక్రమం దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర నాయకులు ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తిప్పాపూర్ గ్రామంలో నిర్వహించిన భారత రాజ్యాంగ ప్రచారోద్యమంలో జనవరి 26 వరకు నిర్వహిస్తామని, విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునికి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజలింగం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్యామ్ రాజ్, భూపాల్, రాజయ్య, మండల కోఆర్డినేటర్ మహేష్, స్వామి, శంకర్, గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడితే అరెస్టులా..?

- విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గప్రసాద్


విజ్ఞాన్ వికలాంగుల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

హక్కుల కోసం పోరాడితే అరెస్టులు చేస్తారా అని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గప్రసాద్ ప్రశ్నించారు. విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడంతో ఆ కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి నాయకులను వివిధ పోలీస్ స్టేషన్లలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడితే అరెస్టులు చేయడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు.

పెంచిన రేట్లు అమలు చేయాలి

- సివిల్ సప్లై హమాలీల డిమాండ్
- సివిల్ సప్లై డిఎంకు వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

పెంచిన రేట్లు అమలు చేయాలని సివిల్ సప్లై హమాలీలు డిమాండ్ చేశారు. తమకు పెంచిన రేట్లు అమలు చేయాలని కోరుతూ.. హైదరాబాద్‌లోని సివిల్ సప్లై రాష్ట్ర కార్యాలయం ముందు ఈనెల 18న బుధవారం జరిగే ధర్నాకు వెళ్తున్నందున తమకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మంగళవారం కామారెడ్డి సివిల్ సప్లై హమాలీలు సివిల్ సప్లై జిల్లా డిఎంజి రాజేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హమీలీలు మాట్లాడుతూ.. తాము ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి రేట్లు రూ. 26 నుంచి 29 వరకు ఒప్పందమైనా అమలు చేయడం లేదన్నారు. ఆ శాఖ మంత్రులు ఇప్పటివరకు వాటిని అమలు చేయకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు వెంటనే అమలు చేయాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కామారెడ్డి జిల్లాలో 7 సివిల్ సప్లై గోదాములకు సొంత గోదాములు లేక అనేక సంవత్సరాలుగా అద్దె గోదాంలో కొనసాగుతున్నాయని, మహిళా స్వీపర్స్కు కనీస వేతనం ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని, పెరిగిన ధరలను కూడా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అనారోగ్యంతో చనిపోయిన కార్మికునికి ఐదులక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, రవి, భీమయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని అందజేస్తున్న సివిల్ సప్లై హమాలీలు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- నోడల్ అధికారి షేక్ సలాం



నవతెలంగాణ-తాడ్వాయి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 రోజుల కాలిక తయారుచేసి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా చూడాలని అన్నారు. కళాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, హుస్సేన్, అధ్యాపక బృందం తదితరులన్నారు.

పంటల పరిశీలన



నవతెలంగాణ-పొతంగల్


మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో పంటలను జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారిణి నిశిత, వ్యవసాయ విస్తరణ అధికారి శంకర్‌తో తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో ప్రభుత్వ స్థలాలు కబ్జా

- చర్యలు తీసుకోవాలి : మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఇండ్ల స్థలాలు 583, 584, 846 సర్వే నెంబర్లలో మొత్తం 7.04 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇద్దరు వ్యక్తులు కబ్జా చేసినట్టు మద్నూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రేవార్ రాములు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ధరణి రికార్డుల్లో ఈ మూడు సర్వే నెంబర్లలో గల భూమి ప్రభుత్వ ఇండ్ల స్థలాల భూమిగా రికార్డుల్లో ఉందని తెలిపారు. 583 సర్వే నెంబర్‌లో 2.01 ఎకరాలు, 584లో 3.11 ఎకరాలు, 846లో 1.32 ఎకరాలు, మొత్తం కలిసి 7.04 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఇద్దరు మద్నూర్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తులే కబ్జా చేసినట్లు పేర్కొన్నారు. సర్వేనెంబర్ 584 లో గల 3.11 ఎకరాల భూమిలో ఒక వ్యక్తి పత్తి మిల్లు కోసం కబ్జా చేశారని వివరించారు.



ఈ విషయమై తహసీల్దార్ ఎండి ముజీబ్‌ను వివరణ కోరగా.. ఆ మూడు సర్వే నెంబర్‌లపై ప్రభుత్వ భూమి కబ్జా అయినట్లు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం వాస్తవమేనని కలెక్టర్ ఆదేశాల మేరకు కబ్జాకు గురైన సర్వే నెంబర్లు భూమిని పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపుతామని తహసీల్దార్ తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 64 మంది కంటి పరీక్షలు నిర్వహించగా.. నలుగురికి చికిత్స నిమిత్తం పంపిస్తున్నట్లు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. డాక్టర్ దీప్ సింగ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం గల నలుగురికి చతుర చికిత్స నిర్వహించాల్సి ఉందని, వారికి మెడివిజన్ కంటి ఆసుపత్రి ద్వారా చికిత్సలు జరిపించేందుకు రెఫర్ చేసినట్లు వారు తెలిపారు. మద్నూర్ పాత తాలూకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే రామారావు, ప్రధాన కార్యదర్శి ఎస్.గంగారాం, కోశాధికారి ఎం.నాగనాథ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు శ్రీనిధి రుణాలు అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

మండలంలోని మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు స్త్రీనిధి రుణాలు మంగళవారం అందజేశారు. మండలంలోని ప్రతి మహిళలు వివిధ రకాలైన జీవనోపాధులను గుర్తించి వ్యాపార రంగంలో ముందుకు సాగాలని డిపిఎం రమేష్ బాబు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలోని బ్యాంకులోన్ ద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సిసి శ్రీనివాస్, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల బస్ జాతాను జయప్రదం చేయండి

- మోస్రాలో ఆశాల బస్‌జాతా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-వర్ని

ఫిబ్రవరిలో జరగబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్ల బస్ జాత నిర్వహిస్తుందని, ఈ బస్‌జాతను ఆశావర్కర్లు జయప్రదం చేయాలని మోస్రా పీహెచ్‌సీ ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఆసియా పిలుపునిచ్చారు. మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో బస్ జాతకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 19న ఆశా వర్కర్ల బస్‌జాత నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, ఎన్టీఆర్ చౌరస్తాలో జరగబోయే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రాణి, నాయకులు పుష్ప, స్వాతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు అరెస్ట్

నవతెలంగాణ-బిచ్కుంద

తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న పారిశుధ్య కార్మికులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా ముందస్తు అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఆరోగ్య హెల్త్ కార్డులు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం జీవోఎం నెంబర్ 51ను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో కార్మికుల డిమాండ్లపై చర్చించాలని అన్నారు. కార్మికులకు ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, ఇప్పటికైనా కార్మికుల పట్ల సానుభూతితో పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో మాణిక్, లక్ష్మయ్య, భూమయ్య, మారుతి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు

కబడ్డీ ఆటలో బంజేపల్లికి రాష్ట్రస్థాయి గుర్తింపు తేవాలి

- కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేసిన బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు



నవతెలంగాణ-కామారెడ్డి

కబడ్డీ ఆటలో బంజేపల్లికి రాష్ట్రస్థాయి గుర్తింపు తేవాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరీలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజేపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి కబడ్డీ క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ముఖ్యందు ఈ క్రీడాకారులు గ్రామ, మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొని గ్రామానికి రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుడు గోపాలకృష్ణ, కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు బానోత్ నవీన్, మూడవత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక


రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-గాంధారి

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి కప్ క్రీడలో భాగంగా సోమవారం సాయంత్రం ఏకలవ్య మోడల్‌లో కామారెడ్డి జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక చేసినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. జిల్లాలోని ఆయా మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 23 విభాగంలో బాల బాలికలకు జట్టును ఎంపిక చేశారు. ఈనెల 23 నుంచి రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాద్‌లో జరగనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బాస్కెట్ బాల్ కోచ్ అలెక్స్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ఆదర్శ హైస్కూల్ ప్రైవేటు పాఠశాలలో బాలల హక్కులపై అవగాహనా సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధులు మోహన్, సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. బాలలకూ రాజ్యాంగం హక్కులు కల్పించిందని తెలిపారు. మానవ హక్కులు, మహిళా హక్కులు ఉన్నట్టుగానే బాల బాలికలకు కూడా హక్కులు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పరశురాం, ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్, తెలంగాణ యూనివర్సిటీ మాస్టర్‌వర్క్ విద్యార్థులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వరకు హోటల్లు, బేకరీలు ఓపెన్

- నిర్వాహకులకు జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వరకు తెరిచిన హోటల్లు, బేకరీలు నడిపిన వ్యక్తులకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించినట్టు ఎస్‌హెచ్ఓ రఘుపతి మంగళవారం తెలిపారు. ఎస్‌హెచ్ఓ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో అర్ధరాత్రి వరకు హోటల్లు, బేకరీలు నడిపిన వ్యక్తులను అరెస్టు చేసినట్టు తెలిపారు. గాంధీ చౌక్‌లో అర్ధ రాత్రి బేకరీని నడుపుతున్న షేక్ అమాన్‌ను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. అలాగే రైల్వే స్టేషన్ ప్రాంతంలో స్టార్ హెూటల్ నడుపుతున్న కొజ్జ కాలనీకి చెందిన షేక్ అస్లాంను, న్యూ పేరడైస్ హెూటల్ తిలక్ గార్డెన్ కాంప్లెక్స్, అస్లాం, అత్మార్ మియాకు ఒక్కరోజు జైలు శిక్ష విధించారని తెలిపారు. ఇకమీదట పోలీస్ శాఖ నియమ నిబంధనలను ప్రతి షాపు యజమానులు పాటించాలన్నారు. పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు.

19న అశాల బస్సు యాత్ర

- విజయవంతం చేయాలని పిలుపు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

19ను ఆశా వర్కర్ల బస్సు జాత్రకు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు తరలి వెళ్లాలని ఆశా కార్యకర్త మండల అధ్యక్షులు బొడికే శోభ పేర్కొన్నారు. మంగళవారం ఇందల్‌వాయి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యలపైన జరుగుతున్న రాష్ట్ర బస్సు జాత డిసెంబర్ 19న జిల్లాకు రానున్నదన్నారు. ఈ రాష్ట్ర బస్సు జాతకు ఆశా వర్కర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆశాలకు పారితోషికం లేని పనులు, ఆశాల శ్రమను గుర్తించడం లేదని, ఆశాలకు పారితోషికం అందడం లేదన్నారు. ఆశాలు చేస్తున్న పనులన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని, పెరిగిన ధరలకనుగుణంగా పారితోషికాలను రూ.18వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం అందజేయాలని కోరారు. ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బోధన నిలిచినా పట్టించుకోకపోవడం దారుణం

- ఒంటికాలిపై నిలబడి ఎస్ఎస్ఏల నిరసన
- మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వ/నిజామాబాద్‌సిటీ

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా ధర్నాచౌక్‌లో 11వరోజు సమ్మెలో భాగంగా ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, భూపెందర్‌లు మాట్లాడుతూ.. 11 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఇకనైనా రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు అన్నివేళలా అండగా ఉంటామని, అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ 20లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 11 రోజుల నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధన నిలిచిపోయిన కల్లుండి చూడలేని కబోదిలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. ఈ దీక్షలకు పిఆర్‌టియు నాయకులు శ్రీనివాస్ రవీంద్ర కుమార్, దేవిదాస్, సిఐటియు నాయకులు నూర్జహాన్, గోపాల్, విజయ్, చామంతి లక్ష్మి, సుజాత, హరి శంకర్, రెడ్డన్న శేఖర్ నిరంజన, హరిశంకర్, గోపాల్, రాగిణి, కమలాకర్, చంద్రశేఖర్, మమత, శ్రీదేవి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్ సత్యపాల్ గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడుతున్న నూర్జహాన్

బిల్లులు చెల్లింపులో జాప్యం

- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నియోజకవర్గ అభివద్ధి నిధులు, ప్రత్యేక అభివద్ధి నిధుల ద్వారా చేపట్టిన చిన్న చిన్న పనులకు కూడా బిల్స్ ఎందుకు క్లియర్ చేయట్లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బిల్లుల చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన ఒక్క పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు.. 13హామీలు ఊసే లేదన్నారు. రాష్ట్రానికి ఆదాయం వస్తున్న, అయినా సంవత్సర కాలంగా రూ.లక్ష 27వేల కోట్ల అప్పు తెచ్చారని విమర్శించారు. బాల్కొండ నియోజకవర్గంలోనే పలు కుల సంఘ భవనాలు, మహిళా భవనాలు, కళ్యాణ మండపం, బడులు, ఇప్పటి వరకు 143 పనులకు రూ.6 కోట్ల బిల్లులు చెల్లించలేదని తెలిపారు. 33 గుళ్లకు రూ.3 కోట్ల బిల్లులు చెల్లించలేదన్నారు. ఇది ఒక్క బాల్కొండ సమస్య మాత్రమే కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల సమస్య అన్నారు. చిన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే క్లియర్ చేయాలని కోరారు. పనులు చేసిన వాళ్లు కాంట్రాక్టర్లు కాదని, విద్యా కమిటీలు, ఆయా కుల సంఘాల వాళ్లు, మహిళా సంఘాల వాళ్లు జమై కట్టించుకున్నారని పేర్కొన్నారు. అట్లాంటి చిన్న చిన్న బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరు ఎమ్మెల్యేలు ఈ సమస్య ఎదుర్కొంటున్నారని, అలాంటి చిన్న బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు.

సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఒలంపిక్ సంఘం కార్యవర్గం


సీఎంకు బొకే అందజేస్తున్న ఒలంపిక్ సంఘం నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛాన్నందించి శాలువాతో ఒలంపిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సీఎంను కలిసిన వారిలో జిల్లా నుండి ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఒలింపిక్ ఈసి సభ్యులు అంద్యాల లింగన్న ఉన్నారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మాజీ పార్లమెంట్ సభ్యులు జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల చారీ, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి, మెంబర్లు పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమ నాయకుడు పిట్ల ఎల్లన్న

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు పిట్ల ఎల్లన్న వర్ధంతి సందర్భంగా ఎన్ ఆర్ భవనంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా మాట్లాడుతూ.. సమాజం కోసం ఆలోచించి పనిచేయడం హిమాలయాల కన్నా ఉన్నతమైనదని అన్నారు. ఎల్లన్న సిరికొండ మండలంలోని గడ్కోలు గ్రామంలో పుట్టారని, కష్టజీవుల రాజ్య కోసం ఎర్రజెండా చేతపట్టి రైతు కూలీలను ఏకం చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర నాయకులు శివకుమార్, గోపాల్, రమేష్, మోహన్, రాజు, ఎల్లప్ప, నర్సింగ్ రావు, మల్లేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్, స్కానర్ అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని రాంమందిర్ ఉన్నత పాఠశాలకు 20 వేల విలువ గల ప్రింటర్ కమ్ స్కానర్ ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ హర్ష మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డె గంగాధర్ మాట్లాడుతూ.. మేనేజర్ దాతత్వానికి నిలువెత్తు నిదర్శనమని, వారి సేవలను అభినందిస్తూ కొనియాడారు. పాఠశాల తరఫున హృదయపూర్వక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల, ఉపాధ్యాయులు మనోహర్, చంద్రకాంత్, నాగేష్, హెఫ్జిభా, సుజాత, రాజమణి, ప్రభాకర్, రాజన్న, సురేందర్, చిన్నయ్య సురేష్, కిరణ్మయి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎంలో తక్షణ ప్రవేశాల భర్తీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణలో యూనివర్సిటీ లోని న్యాయ కళాశాలలో గల ఎల్‌ఎల్‌బి కోర్సుల్లో ఖాళీగా ఉన్న 14 సీట్లకు 12, ఎల్‌ఎల్‌ఎంలో ఖాళీగా ఉన్న ఒక సీటును 2024 స్టేట్ ఎంట్రన్స్ ర్యాంకు మెరిట్ ఆధారంగా రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తూ తక్షణ ప్రవేశాలను భర్తీ చేసినట్లు తెలంగాణ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఈ తక్షణ ప్రవేశాల్లో 29 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రవేశాల ప్రక్రియ న్యాయ కళాశాలలో సెమినార్ హాలులో నిర్వహించి ఎంపికైన విద్యార్థుల వివరాలు ప్రకటించామని అడ్మిషన్స్ డైరెక్టర్ పేర్కొన్నారు. తక్షణ ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు ఫీ రియంబర్స్మెంట్, హాస్టల్ వసతి ఇవ్వబడదని తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి జైలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష పడిందని నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ మంగళవారం తెలిపారు. నిజామాబాద్ నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్‌కు చెందిన రాకేష్, జండాగల్లీకి చెందిన గోపాల్ మద్యం సేవించి వాహనాలు నడిపారని ఎస్ఐ తెలిపారు. ఇద్దరినీ మంగళవారం కోర్టులో హాజరు పరచామన్నారు. రాకేష్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించగా, గోపాల్‌కు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. నిజామాబాద్ నాలుగో పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపకూడదని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. ఒకవేళ మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీవితం సవ్యంగా సాగిపోయేలా చూడటం ప్రభుత్వ బాధ్యత

నవతెలంగాణ కంఠేశ్వర్

ఉద్యోగి అతి ముఖ్యమైన కాలాన్ని, వయస్సును ప్రభుత్వ సేవ కోసం, ప్రజల కోసం అంకితం చేసినందుకు ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం సవ్యంగా సాగిపోయేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని, అది ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన జాతీయ పెన్షన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల బాధ్యతలను కుటుంబ సభ్యులు సక్రమంగా నిర్వర్తించినప్పుడు మాత్రమే సమాజం, వ్యవస్థ అభివృద్ధికరంగా తయారవుతుం దని అన్నారు.

అధ్యక్షులు కె. రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా హాజరైన పెన్షనర్ల జాతీయ నాయకురాలు సంయుక్త మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల ఫలితంగా ఈ పెన్షన్ హక్కును పూర్వీకులు సాధించి పెట్టారని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. 17డిసెంబర్ 1982 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వాలు శిరోధార్యంగా భావించాలని, పెన్షన్ అనేది ఒక హక్కుగా ప్రభుత్వాల దయాదాక్షిన్యాలపై ఇచ్చే దానం కాదని తీర్పులో పేర్కొన్నారని ఆమె అన్నారు. దానికి విరుద్ధంగా 2004 తర్వాత కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారని, దీని మూలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షన్ను ఒక సరుకులా కొనుక్కోవలసి వస్తోందని, ఇది ప్రభుత్వాలకు తగదని అన్నారు. ఐదు సంవత్సరాలకు అధికారంలో ఉన్న వారికి పెన్షన్ ఉందని, 40ఏండ్లు ప్రజలకు, సమాజానికి సేవచేసిన వారికి పెన్షన్ లేదనటం దుర్మార్గమని ఆమె అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి మాట్లడుతూ.. పెన్షనర్స్ తన అనుభవంతో సమాజానికి ఎంతో సేవలందిస్తున్నారని, జీవితాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకై కృషి చేశారని వారిని సమాజం గుర్తుంచుకోవాలని అన్నారు.

స్త్రీ శిశు సంక్షేమ వయోవృద్ధుల జిల్లా అధికారిని రసూల్ బి మాట్లాడుతూ పిల్లలపై ప్రేమతో తల్లిదండ్రులు తమ ఆస్తిపాస్తులను వారసులకు అప్పగిస్తున్నారని, కానీ దురదృష్టవశాత్తు పెద్దవారి బాగోగులు చూడటానికి అనేకమంది నిరాకరిస్తున్నారని ఇది సమాజంలో కొనసాగాటం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా ట్రెజరరీ డిప్యూటీ డైరెక్టర్ కే దశరథ్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లకు అతిథులు సన్మానించారు. రెండు రోజులుగా రిటైర్డ్ ఉద్యోగుల స్త్రీ పురుష విభాగాలలో జరిగిన ఆటల పోటీల విజేతలకు అడిషనల్ కలెక్టర్, అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఈవీఎల్ నారాయణ, హమీద్దుద్దీన్, హనుమాన్లు, ప్రసాద్ రావు, కృష్ణారావు, బాబా గౌడ్, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, భోజారావు, హాజరయ్యారు. సిర్ప లింగయ్య, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఆలపించిన పాటలు పాడి రిటైర్డు ఉద్యోగులను ఉత్సాహపరిచారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయచైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి

అర్బన్ నియోజకవర్గనికి వంద కోట్ల నిధులు విడుదల చేయండి

- అసెంబ్లీలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



అర్బన్ నియోజకవర్గానికి వంద కోట్ల నిధులు విడుదల చేయండని నియోజకవర్గ అభివద్ధి నిధుల విషయంలో పక్షపాతం వహిస్తున్నారంటు అసెంబ్లీలో సమావేశంలో అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.... ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన నియోజకవర్గ అభివద్ధికి ఒక్క రూపాయి నిధులు కేటాయించకపోవడం సిగ్గు చేటన్నారు. వెంటనే సకాలంలో సీడీపీ నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్పెషల్ ఫండ్ కింద నియోజకవర్గనికి 10 కోట్లు ప్రకటిస్తే స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఆ నిధులను పక్కదారి పట్టి దుర్వినియోగం చేసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ నియోజకవర్గం కొడంగల్‌కు 4వేల కోట్లు, కొందరి మంత్రుల నియోజకవర్గాలకు వందల కోట్లు పోతుంటే ఇందూర్ అర్బన్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న దగ్గర ఎందుకు ఇంత పక్షపాత వైఖరి అని ప్రభుత్వాన్ని నిలదీశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అంతఃకరణ శుద్ధి ఉంటే ఇందూర్ నియోజకవర్గ అభివద్ధికి 100 కోట్ల స్పెషల్ ఫండ్ నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఐదుగురికి రూ.10,3500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారని మాజీ సర్పంచ్ శేఖర్ మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో సాగర్ స్వామి, గంగారాం, పద్మారావు, రణవీర్, అబ్బాస్, శ్రీనివాస్, గంగ గౌడ్, బట్టు శ్రీధర్, గోడ క్రాంతి, నిఖిల్, నవీన్, శివపాల్, కపిల్, మైపాల్, గంగాధర్, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్నం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుభ్రమైన వాతావరణంలో భోజనాన్ని సిద్ధం చేయాలని నిర్వహకులకు సూచించారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో భోజనాన్ని చేశారు. అనంతరం తరగతి గదులను సందర్శించి ప్రొజెక్టర్ ద్వారా బోధన తీరును పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ముప్కాల్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం మండల కేంద్రంలో అంగడి బజార్ (సంత) వద్ద ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 15 మందికి వైద్య పరీక్షలు చేశారు. మండలంలోని ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి వారం సంత రోజు కంటిపరీక్షలు చేస్తున్నట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య అన్నారు. కార్యక్రమంలో కంటి వైద్యురాలు ప్రవళిక, లయన్స్ క్లబ్ సభ్యులు చాకు లింగం, సంజీవ్ థామస్, కట్ట మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు..

పంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కారోబార్,సిబ్బంది సమస్యల పైన హైదరాబాద్ ఇందిరా పార్క్ లో మంగళవారం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొననున్న సిబ్బందిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో కారోబార్ , సిబ్బంది యూనియన్ బాల్కొండ మండల అధ్యక్షుడు అబ్దుల్ కలీం, మండల ఉపాధ్యక్షుడు రాజు, మెండోరా మండల అధ్యక్షుడు సుంకరి చిన్నయ్య ఉన్నారు.

ఒత్తిడిని జయించి పరీక్షల్లో విజయం సాధించాలి

- డాక్టర్ జలగం తిరుపతి రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఒత్తిడిని జయించి పరీక్షల్లో విజయం సాధించాలని ప్రముఖ డాక్టర్ జలగం తిరుపతి రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఘన్పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మిడియట్ కమీషనర్ ఆదేశాను సారంగా ఒత్తిడిని జయించి పరీక్షల్లో ఎవిధంగా విజయం సాదించాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జలగం తిరుపతి రావు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు సరైన లక్ష్యాలను ఎంచుకోని ఏ విధంగా లక్ష్యాలను సాదించాలనే అంశాలతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులు పరిక్షలలో ఒత్తిడిని తట్టుకొని విజయం సాధించాలని పేర్కొన్నారు. అంతకుముందు వ్యక్తిత్వ వికాసంపై పి.పి.టిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ చంద్ర, యోగా గురువు నగేష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్ర సీఎం కప్ బేస్ బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర సీఎం కప్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. మంగళవారం జడ్పిహెచ్ఎస్ బాయ్స్ ఆర్మూర్ క్రీడ మైదానంలో జరిగిన సీఎం కప్ జిల్లా బేస్ బాల్ జట్టు ఎంపిక పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కొట్టురు నవకాంత్, కల్లెం శేఖర్ పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారన్నారు. ఈనెల 18 నుంచి 21 వరకు గచ్చిబౌలి స్టేడియం, హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర బేస్ బాల్ సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్ అభినందించారు.

విద్యాశాఖకు మంత్రిని నియమించాలి : పీడీఎస్‌యు

- చలో అసెంబ్లీకి వెళ్లిన ఆర్మూర్ పిడిఎస్‌యు నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/ఆర్మూర్

తెలంగాణ విద్యాశాఖ మంత్రిని నియమించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని, తెలంగాణ విద్యాశాఖ మంత్రి నియమించాలని, పలు అంశాలతో పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ చేపట్టినట్టు తెలిపారు. ఆర్మూర్ నుండి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, నాయకులు వినోద్, సిద్ధార్థ, సాయిరాం, నజీర్, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాదిరిగానే విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ విద్యార్థుల విషయంలో పునరాలోచించి సమగ్ర విచారణ జరిపించాలని,పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను, స్కాలర్షిప్‌ను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం తమ విద్య వ్యతిరేక విధానాలను మార్చుకోక పోతే మరిన్ని ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. చలో అసెంబ్లీలో ఆర్మూర్ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, నాయకులు వినోద్, సిద్ధార్థ, సాయిరాం, నజీర్, తదితరలు నాయకులు పాల్గొన్నారు.

పొలం పనుల్లో మాజీ ఎంపీపీ దంపతులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్


పొలంలో వరి నాట్లు వేస్తున్న మాజీ ఎంపీపీ దంపతులు

మల్కాపూర్ తండాలో నిజామాబాద్ రూరల్ మండల మాజీ ఎంపీపీ అనూష, ఆమె భర్త ప్రేమ్ నాయక్ ఇద్దరు కలిసి సొంత పొలంలో నాట్లు వేశారు. నవ తెలంగాణ విలేకరి వెళ్లి పలకరించగా మాకు చాలా ఆనందంగా ఉందని, మా సొంత పొలంలో మేం పని చేసుకోవడంలో తప్పేముందని, మేము రైతు బిడ్డలమే అని అన్నారు. రాజకీయం రాజకీయమే అని ఉల్లాసంగా ఉత్సాహంగా నాట్లు వేశారు. పైగా నాట్లు వేయడం యూరియా చల్లడం లాంటి పనులకు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు తగ్గిపోయారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యవసాయ కూలీలు కూడా ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయిలో సిర్పూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మోపాల్

ఇటీవల ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కవితా, రచన పోటీలో చక్కటి ప్రతిభ చూపి బహుమతులు అందుకున్న సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వి.సత్యనారా యణ అభినందనలు తెలిపారు. మంగళ వారం పాఠశాలలో విజేతలైన విద్యార్థులకు అభినందన సభను నిర్వహించారు. ఈ సభలో ప్రధానోపాధ్యా యులు మాట్లా డుతూ.. సిర్పూర్ విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో అనేక పోటీల్లో పాల్గొంటూ విజేతలుగా నిలవడం మంచి విషయమన్నారు. ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక ఆధ్వర్యంలో "నేను నా బాల్యం" అనే అంశం మీద జరిగిన జిల్లా స్థాయి కవిత రచన పోటీలో విజేతలుగా నిలిచిన టి.అక్షయ, ఎస్.చైత్ర విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా కవిత పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు సర్టిఫికెట్లను బహుకరిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, వందన, గాయత్రి నీలేష్, అక్బర్ బాషా, లలిత, పాల్గొన్నారు. సిర్పూర్ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులను ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ కాసర్ల నరేష్, సంస్థ సలహాదారులు ఎల్.రాము ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | డిసెంబర్ 18, 2024 | www.navatelangana.com

చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ


దుస్తులు అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో చదివే చిన్నారులకు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ హెచ్.శ్రీనివాస్ ఏకరూప దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి చిన్నారులకు దుస్తులు సరఫరా చేసిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య పేర్కొన్నారు. మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఈ దుస్తులను పంపిణీ చేసినట్టు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలి



నవతెలంగాణ-దోమకొండ

భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర నాయకులు తలారి ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని సీతారాంపల్లి, అంచనూరు గ్రామాల్లో భారత రాజ్యాంగ ప్రచార ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాజ్యాంగ ఉత్సవాల్లో భాగంగా భారత రాజ్యాంగ ప్రచార ఉద్యమంలో జనవరి 26 వరకు ఆయా గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు రాజలింగం, శ్యామ్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులపై అక్రమ కేసులు సరికాదు

- లగచర్ల రైతులను కాపాడాలని అంబేద్కర్‌కు బీఆర్ఎస్ వినతి
- రైతులకు బేడీలు వేయడం పట్ల ఖండన

నవతెలంగాణ-విలేకరుల బృందం

లగచర్ల రైతులపై అక్రమ కేసులు సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రైతులపై అక్రమ కేసులు, థర్డ్‌డిగ్రీ ప్రయోగంపై బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు మంగళవారం పలుచోట్ల నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.

కామారెడ్డి : లగచర్ల రైతులపై అక్రమ కేసులపై కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు చేసి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైలలో నిర్బంధించి రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరంకుశ చర్య అన్నారు. వెంటనే రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, కృష్ణాజీరావు, యూత్ అధ్యక్షులు భానుప్రసాద్, కృష్ణాజీరావు, తెలంగాణ జాగృతి అధ్యక్షులు అనంత రాములు, సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, లద్దురి కృష్ణ యాదవ్, సంగి మోహన్, వేంకటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను, అణచివేతల నుంచి వారిని కాపాడాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారాన్ని చేపట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రజలు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంబల్ల మల్లేషం, మాజీ వైస్ ఎంపీపీ యాదగిరి, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణు, సీనియర్ నాయకులు ప్రభాకర్, బాపురెడ్డి, రవీందర్ రెడ్డి, బసవయ్య, యాదగిరి, బాబు, తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డి : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు..

భిక్కనూర్(రాజంపేట్) : దేశానికి అన్నం పెట్టే రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బలవంతరావ్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, శంకర్, స్వామి, సాగర్, రాజు, రమేష్, గణేష్, భాస్కర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నాయకుల వినతి

సదాశివనగర్ : ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ ఆదేశానుసారం లగచర్ల పేద గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ కమలాకర్‌రావు, సీనియర్ నాయకులు మరికంటి బుచ్చన్న, గడీల భాస్కర్, సాయాగౌడ్, రమేష్, ఉమర్, రామ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మహేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వారిని నెల రోజుల పాటు జైల్లో నిర్బంధించిన సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ తీరుకు నిరసనగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. నెల రోజులుగా అక్రమ నిర్బంధం చేసి గిరిజన రైతులకు బేడీలు వేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి సిగ్గు వచ్చి లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేసి క్షమాపణలు చెప్పేలా బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, సీనియర్ నాయకులు రజాక్, కార్మిక విభాగం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, యుత్ నాయకులు భవానీపేట్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అడ్లూరి నరేష్ కుమార్, మైనార్టీ సెల్ నాయకులు అహ్మద్, నాయకులు విద్యాసాగర్, నాయకులు సాగర్, అఖిల్ ఆషిం, నసీర్ పటేల్, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : లగచర్ల రైతులను విడిపించాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. లగచర్ల రైతులను అకారణంగా జైల్లో పెట్టడం సరికాదని నిరసన తెలిపారు. తక్షణమే బేషరతుగా విడిపించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముదాం నర్సింలు, సింగిల్ విండో చైర్మన్ కపిల్‌రెడ్డి, మెట్టు రాము, బురుగుపల్లి సుధాకర్, డి.కాశిరెడ్డి, డి.సాయిరెడ్డి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- బాజిరెడ్డి జగన్ డిమాండ్



నవతెలంగాణ-మోపాల్

లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలని మండల కేంద్రంలో మంగళవారం జిల్లా యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతులను కాపాడాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బాజిరెడ్డి జగన్‌తో కలిసి మండల బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి, జిల్లా బీఆర్ఎస్ యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలో గల లగచర్లలో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు కుట్ర చేస్తున్నారని, రైతులపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా వారిని అణిచివేస్తూ జైలో పెట్టారని అన్నారు. రైతులపై కేసులు ఎత్తివేయాలని లేకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని, పూర్తిగా రైతు రుణమాఫీ కాలేదని, రైతుబంధు ఇవ్వడంలేదని ఇది ఏమీ చేయకుండా సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని ఆయన తెలిపాడు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కమల నరేష్ మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్, మాజీ సర్పంచులు ముత్యంరెడ్డి, లత భూషణ్ సాయి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంజరి భూమయ్య పాషా, సుమన్ గోపాల్ నాయక్, కిషన్, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ స్థాయిలో రాణించాలి

నవతెలంగాణ-దోమకొండ

విద్యార్థులు చదువుతో పాటు క్రీడ రంగంలో ఉత్తమ స్థాయిలో రాణించాలని జిల్లా క్రీడల అధికారి జగన్నాథం, మాజీ జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆనంద్ భవనంలో జిల్లా బేస్ బాల్ క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే క్రీడలలో రాణించాలని, క్రీడా రంగంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు మంచి అవకాశాలున్నాయన్నారు. బేస్‌బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలో దోమకొండ పేరును నిలపాలన్నారు. అనంతరం బేస్‌బాల్ క్రీడా పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, మెమోటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ రికార్డులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ మంగళవారం రికార్డులను తనిఖీ చేశారు. అలాగే సొసైటీలో యూరియా, డిఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సొసైటీ సీఈఓ బస్వంత్‌రావు పటేల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమాన్ని రైతులతో కలిసి తిలకించారు. ఆయనవి ఏఓ శ్వేత, సొసైటీ చైర్మెన్ జనార్ధన్ రైతులున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ స్టేషన్ తుది జాబితా విడుదల

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేసినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండల వ్యాప్తంగా 232 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

వీరన్నగుట్ట తండాలో పోలీస్ పికెట్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట తండాలో ఇటీవల ఘర్షణ నెలకొన్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా పికెటింగ్‌ను కొనసాగిస్తున్నట్లు రుద్రూర్ ఎస్సై పి.సాయన్న తెలిపారు. సుమారు 20 మంది పోలీసులతో పికెటింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ తాండాలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు రాత్రింబవళ్లు పహారా కాస్తున్నారని ఆయన తెలిపారు.

మహిళకు రక్తదానం చేసిన యువకుడు

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శ్యామల అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం ఉండడంతో గాంధారి మండలంలోని కరక్‌వాడీ గ్రామానికి చెందిన సంగోళ్ల రజినీకాంత్ కరక్ వాడిని సంప్రదించగా వెంటనే స్పందించి తన రక్తదానం చేశారు.

18న చలో రాజ్ భవన్

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 18న ఉదయం 11 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణతో రాజ్ భవన్ వరకు ప్రదర్శనగా చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. అమెరికా లో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు వ్యాపార, ఆర్థిక రంగాలలో దేశ పరువును దెబ్బతీసాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మ్యానిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయన్నారు. మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెల్లకపోవడంలాంటి అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నా చలో రాజ్ భవన్ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలి

- కాలభైరవ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)/సదాశివనగర్

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని కాలభైరవ స్వామి ఆలయంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రామారెడ్డి మండలంలో కాలభైరవ స్వామి గుడికి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రం నుంచి రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామంలోని కాలభైరవ స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కాలభైరవ స్వామి ఆలయానికి చేరుకొని భైరవ స్వామికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు జూకంటి సంగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగాగౌడ్, ఎస్సీ జిల్లా విభాగం అధ్యక్షులు మద్దెల భాగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్, సింగిల్‌విండో చైర్మన్ సదాశివరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, సురేందర్ నాయక్, సంగయ్య, రాజయ్య, బడాల భాస్కర్‌రెడ్డి, లక్ష్మీపతి, సంగారావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్ రక్షణపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్

ఆకతాయిల నుంచి విద్యార్థినులకు షీటీమ్ ఎలా రక్షణ కల్పిస్తుందో వివరిస్తూ మంగళవారం బోధన్ డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది విజయ్, సుజాత మాట్లాడుతూ.. మహిళలపై జరిగే నేరాలను షీటీమ్ స్పందించి అరికడుతుందని తెలిపారు. టీ-సేఫ్ యాప్, డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జేజే చట్టం, సైబర్ నేరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్, అధ్యాపకులు, పిసిలు పాల్గొన్నారు.



పశుసందపదకు రైతులకు రాయితీలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మోతే గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎల్లారెడ్డి, తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సంజయ్ కుమార్, పశు గణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు అబ్దుల్ మజీద్, స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ డాక్టర్ హనా జోనస్ మాట్లాడుతూ.. రైతులందరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించినట్టు తెలిపారు. లింగ నిర్ధారిత వీర్యంపై అవగాహన కల్పించామని, ఈ లింగ నిర్ధారిత వీర్యం వాడడం వలన 90శాతం ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని తెలిపారు. దీనికిగాను రైతు వాటా రూ.250 చెల్లించాలని అన్నారు. ప్రభుత్వం పశు సంపద కోసం రైతలకు సబ్సిడీ రాయితీలు ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పశుసంపదను పెంచాలని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యం వాడినా..



పశువులకు చికిత్సలు నిర్వహిస్తున్న పశువైద్యులు

చూలు కట్టకపోతే రైతువాటా రూ.500 రైతు ఖాతాకు వాపస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 83 గేదెలు, 18 ఆవులకు చికిత్స చేశారు. కార్యక్రమంలో లింగంపేట పశు వైద్య అధికారిని డాక్టర్ అనాజోనస్, డాక్టర్ రవి కిరణ్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రమేష్, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ జొన్నల రాజు, డైరెక్టర్లు గోపాల్, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారా గౌడ్, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, సిబ్బంది డిఎల్‌డిఏ సూపర్వైజర్ కృష్ణ, గోపాలమిత్రలు ఎజాస్, మల్లేష్, రమేష్, పశువైద్య సిబ్బంది లింగాల రవి, శంకర్‌రావు, మోతే పాల కేంద్రం అధ్యక్షుడు బుయ్య ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఆరుగురు రిమాండ్

- ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ-లింగంపేట్

గంజాయి సాగు చేస్తూ విక్రయిస్తున్న ఆరుగురిని నిందితులను పట్టుకొని రిమాండ్ చేసినట్లు లింగంపేట్ ఎస్సై సుధాకర్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని రాంపల్లి కొనతాండాకు చెందిన దేవత శంకర్ ఇంటి వద్ద గంజాయి సాగుచేస్తూ విక్రయించేవాడు. శంకర్ సాగుచేసిన గంజాయిని మండలంలోని బాయంపల్లి గ్రామానికి చెందిన అందిపు సతీష్, కోర్పోలు గ్రామానికి చెందిన పొట్టేళ్ల ఆస్టన్‌కు విక్రయించాడు. సతీష్, ఆస్టిన్లు స్నేహితులుగా కామారెడ్డికి చెందిన పిడతల శ్రీకాంత్, అడ్దూర్ ఎల్లారెడ్డికి చెందిన ఇంద్రసేనారెడ్డి కామారెడ్డి పట్టణానికి చెందిన బట్టు సాయికృష్ణకు విక్రయించారు. రాంపల్లి కొనతాండకు గంజాయి కొనుగోలు కోసం వచ్చినట్లు పక్కా సమాచారం మేరకు సోమవారం సాయంత్రం రాంపల్లి కొనతాండకు వెళ్లగా అక్కడ వీరు సంచరించడంతో పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు, 1.315 గ్రాముల ఎండు గంజాయితోపాటు గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

నేడు మండల పరిషత్ కార్యాలయంలో త్రైబంది సమావేశం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో రైతులతో త్రైబంది సమావేశం నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయకట్టు రైతులు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. యాసంగి పంటలకు పోచారం ప్రాజెక్టు నీటి విడుదలపై రైతులతో చర్చించడానికి త్రైబందీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- పలు గ్రామాల్లో సర్వేను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

గాంధారి : మండల కేంద్రంలో ఇందిరమ్మ సర్వేలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లైన్ రమేష్, గడ శంకర్, అల్తాఫ్, కాంగ్రెస్ నాయకులు సంగని బాలయ్య, భాగ్యనాయక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని కరక్‌వాడీ గ్రామంలో ఇందిరమ్మ సర్వేను ఎంపీడీవో రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. గుర్జాల్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


గాంధారి : సర్వే నిర్వహిస్తున్న అధికారులు

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈఓ..

భిక్కనూర్(రాజంపేట్) : మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ మంగళవారం పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను త్వరగా యాప్‌లో నమోదు చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా లబ్దిదారుల వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

రెంజల్ : మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. సర్వే వివరాలను గ్రామ కార్యదర్శి నవీన్‌కు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను పక్కాగా సేకరించాలని సూచించారు. గ్రామ కార్యదర్శులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. దీనివల్ల అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఆయా గ్రామాల్లో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా డిఆర్డిఓ మండల ప్రత్యేక అధికారి సురేందర్ పరిశీలించారు. మండలంలోని బాణాపూర్, బాయంపల్లి, బాయంపల్లి తండాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేపడుతున్నారు. నేరుగా లబ్దిదారుల వద్దకు వెళ్లి సర్వేను పరిశీలించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు హాజరైన వారికి ఖచ్చితంగా వస్తాయని భరోసానిచ్చారు. ఆయన వెంట ఎంపీడీవో నరేష్, ఎంపిఓ మలహరి కార్యదర్శులున్నారు.


రాజంపేట్ : సర్వేను పరిశీలిస్తున్న చందర్‌నాయక్

సదాశివనగర్ : మండలంలోని మర్కల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రత్యేకాధికారి చందర్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను చేపట్టాలని సూచించారు. సర్వే తీరును కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.